# S.S.C. MINIMUM STUDY MATERIAL

## SOCIAL STUDIES - Paper - I

## (HISTORY & CIVICS)

## (Telugu Medium)

## HISTORY

## 1. జాతీయవాద ఉద్యమాలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. కార్బొనరీ అనగా నేమి ? *(మార్చి 10, 05, 02, 01, 00, జూన్ 02)*

జ. ఇటలీ ఏకీకరణలో భాగంగా నేపుల్స్‌లో ప్రారంభమైన రహస్య విప్లవ సంఘం.

2. ప్రథమ ఇంటర్నేషనల్ అనగా నేమి ? *(జూన్ 10, మార్చి 06)*

జ. ప్రపంచ శ్రామికులను ఐక్యం చేయడానికి కారల్‌మారల్స్ 1864లో లండన్ నగరంలో ఏర్పాటుచేసిన సమావేశం.

3. సామ్యవాద భావాలు రచించడంలో, పెంపొంచడంలో చురుకైన పాత్ర నిర్వహించిన మేధావులు ఎవరు ? *(మార్చి 00, జూన్ 01, 00, 07)*

జ. రాబర్ట్ ఓవెన్, సెయింట్ సైమన్, పూరియర్ లూయిబ్లాంక్, కారల్ మారల్స్.

4. రెడ్‌షర్ట్స్ అనగానేమి ? *(జూన్ 10, మార్చి 05)*

జ. ఇటలీ ఏకీకరణలో భాగంగా గారిబాల్డి స్థాపించిన సైన్యం.

5. బ్యాటిల్ ఆఫ్ నేషన్స్ అనగానేమి ? *(మార్చి 02, జూన్ 07, 06)*

జ. మిత్ర రాజ్య కూటమికి, నెపోలియన్‌కు మధ్య 1813లో లీప్‌జిగ్ వద్ద జరిగిన యుద్ధం దీనినే జాతుల యుద్ధం అని కూడ అంటారు.

6. పారిస్ కమ్యూన్ అనగానేమి ? *(జూన్ 10)*

జ. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్-III కి వ్యతిరేకంగా సామ్యవాదులు పారిస్‌లో 1871లో నిర్వహించిన సభ.

7. కారల్ మార్క్స్ రచనలు ఏవి ? *(మార్చి 08)*

జ. కమ్యూనిస్ట్ మానిఫెస్టో, దాస్ కాపిటల్.

8. ఆధునిక కమ్యూనిజానికి ప్రాతిపదిక ఏది ? *(మార్చి 07)*

జ. కమ్యూనిస్ట్ మానిఫెస్టో గ్రంథం.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. వియన్నా మార్గదర్శక సూత్రాలు ఏవి ? *(జూన్ 08, మార్చి 10, 09, 06, 04, 02)*

జ. 1) పునరుద్దరణ - శాసనబద్ధత.

2) అధికార సమతుల్యం

3) నష్టపరిహారం

4) బహుమానాలు - శిక్షలు.

2. ఏమ్స్ టెలిగ్రాం గురించి వ్రాయుము ? *(మార్చి 03, 05, 08, జూన్ 07)*

జ. 1) స్పెయిన్ వారసత్వ విషయంలో జోక్యం చేసకోను అని ప్రష్యారాజు వాగ్దానం చేయాలని ఫ్రాన్సు చక్రవర్తి నెపోలియన్-III కోరికను ప్రష్యారాజు తిరస్కరించుట.

2) ఈ సారాంశమును బెర్లిన్‌లో ఉన్న బిస్మార్క్‌కు ప్రష్యారాజు ఏమ్స్ నగరం నుండి టెలిగ్రాం పంపెను.

3. యంగ్ ఇటలీ గురించి వ్రాయుము ? (జూన్ 02, మార్చి 07, జూన్ 07)

జ. 1) యంగ్ ఇటలీ విప్లవ సంఘంను జోసఫ్‌మాజిని స్థాపించెను.
2) 40 సం॥ వయస్సులోపు వారిని సభ్యులుగా చేర్చుకొనెను.
3) మాతృదేశం కోసం కఠినమైన కష్టాలను ఎదుర్కొనడానికి సభ్యులు సిద్ధపడిరి.
4) వీరిలో దేశభక్తి ఎక్కువ.

4. నెపోలియన్ ఖండాంతర విధానం గురించి వ్రాయుము ? (జూన్ 08)

జ. పరోక్ష యుద్ధంలో ఇంగ్లాండును లొంగదీసుకోవడానికి నెపోలియన్ ప్రవేశపెట్టిన పద్ధతిని ఖండాంతర వ్యవస్థ అంటారు.

5. ప్రథమ ఇంటర్నేషనల్ గురించి వ్రాయుము ? (ఏప్రిల్ 08)

జ. ప్రపంచ శ్రామికులను ఏకం చేయడానికి సామ్యవాద ప్రచారానికి, వ్యాప్తికి కారల్‌మార్క్స్ 1864లో ఇంగ్లాండులో నిర్వహించిన సమావేశం ప్రథమ ఇంటర్నేషనల్.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. ఫ్రాన్సులో 1830 విప్లవానికి గల కారణములు ఏవి ? లేదా 1830 విప్లవానికి ఛార్లెస్–X ఎంతవరకు భాద్యుడు ? (జూన్ 08, మార్చి 00)
2. ఫ్రాన్సులో 1848 తిరుగుబాటుకు గల కారణములు ఏవి ? (మార్చి 09, జూన్ 03, 01, 00)
3. జర్మనీ ఏకీకరణలో భిస్మార్క్ పాత్రను వివరించండి ? (మార్చి 07, 05, 02, జూన్ 09, 07, 03)
4. నెపోలియన్, ఉన్నతి, పతనాన్ని గురించి వివరించండి ? (జూన్ 10)

**½ మార్కు ప్రశ్నలు :**

1. నెపోలియన్‌ను ప్రభావితం చేసిన తత్వవేత్త ______________ (రూసో) (మార్చి 07)
2. వాటర్లూ యుద్ధం జరిగిన సం॥ ______________ (1815) (మార్చి 10, 04)
3. వియన్నా మహాసభ జరిగిన సం॥ ______________ (1815) (మార్చి 01, 06, జూన్ 03, 07)
4. నెపోలియన్‌కు వ్యతిరేకంగా మిత్రరాజ్య సైన్యాలకు నాయకత్వం వహించిన వాడు ______________ (మెటర్నిక్) (మార్చి 05)
5. రైన్ కాన్ఫడరేషన్ ఏర్పాటు చేసినవాడు ______________ (నెపోలియన్) (మార్చి 03, 06)
6. దాస్ కాపిటల్ గ్రంథ రచయిత ______________ (కారల్‌మార్క్స్) (మార్చి 04, 06, జూన్ 02)
7. తృతీయ ఇంటర్నేషనల్ ఏర్పాటు చేసిన ప్రదేశం ______________ (మాస్కో) (జూన్ 04)
8. నెపోలియన్ జన్మస్థలం ______________ (కార్సికాలోని అజయాషియె) (మార్చి 02)
9. నెపోలియన్ ఆఖరిసారిగా ఓడిన యుద్ధం ______________ (వాటర్లూ) (జూన్ 09, 00)
10. కపూర్ రిసార్జిమెంటో ______________ (ఒక వార్తాపత్రిక) (జూన్ 06)
11. బిస్మార్క్ విధానం ______________ (క్రూరమైన బలప్రయోగం) (జూన్ 00)
12. ఇంగ్లాండును పరోక్షంగా ఓడించడానికి నెపోలియన్ ప్రవేశపెట్టిన వ్యవస్థ ______________ (ఖండాంతర వ్యవస్థ) (జూన్ 02, 06)
13. లీప్‌జిగ్ యుద్ధాన్ని ______________ గా పేర్కొనిరి. (బాటిల్ ఆఫ్ నేషన్స్ లేదా జాతుల యుద్ధం) (మార్చి 09, 07)

14. ______________ కాలంలో ఫ్రాన్స్‌లో 1830 విప్లవం చెలరేగింది. (ఛార్లెస్-10) *(జూన్ 10, 05)*
15. 1848 విప్లవ కాలంనాటి ఫ్రాన్స్ చక్రవర్తి ______________ (లూయిఫిలిఫ్) *(మార్చి 04, జూన్ 00, 01)*
16. ఐక్య జర్మనీ మొదటి చక్రవర్తి ______________ (మొదటి విలియం) *(మార్చి 06, 00, జూన్ 03)*
17. ఫ్రాంకో, ప్రష్యన్ యుద్ధం __________ సంధితో ముగిసింది. (ఫ్రాంక్ ఫర్ట్) *(మార్చి 10, జూన్ 04)*
18. పని హక్కు సూత్రాన్ని ప్రతిపాదించినవాడు ______________ (లూయిబ్లాంక్) *(మార్చి 02, 07)*
19. కమ్యూనిస్ట్ మానిఫెస్టో గ్రంథకర్త ______________ (కారల్‌మార్క్స్) *(మార్చి 03, జూన్ 07)*
20. కవూర్ స్థాపించిన పత్రిక ______________ (రిసార్జిమెంటో) *(మార్చి 05, జూన్ 08)*
21. గొప్ప ఫ్రెంచి విప్లవం జరిగిన సం॥ ______________ (1789) *(జూన్ 08)*
22. ఆస్ట్రియా రాజధాని ______________ (వియన్నా) *(మార్చి 08)*
23. చరిత్ర అంటే వర్గపోరాటం తప్ప మరేమి కాదు అన్నది __________ (కారల్‌మార్క్స్) *(మార్చి 08)*
24. యంగ్ ఇటలీని స్థాపించినది ______________ (మాజిని) *(మార్చి 09, జూన్ 10, 09)*

## 2. సామ్రాజ్యవాదం

**1 మార్కు ప్రశ్నలు :**

1. సామ్రాజ్యవాదం అనగా నేమి ? *(మార్చి 09, 05)*

జ. పెట్టుబడిదారి విధానం యొక్క అత్యున్నత దశను సామ్రాజ్యవాదం అంటారు. – “లెనిన్”

2. శ్వేత జాతి భాధ్యత అనగా నేమి ? *(మార్చి 03, జూన్ 05, 01, మార్చి 07)*

జ. వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలకు నాగరికత నేర్పడమే శ్వేత జాతి బాధ్యత.

3. ఇండోనేషియాలోని దీవుల సముదాయాలు ఏవి ? *(మార్చి 08)*

జ. సుమిత్రా, బాలి, జావా, మొదలగునవి.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. నల్లమందు యుద్ధాలను గురించి వివరించుము ? *(మార్చి 10, జూన్ 10, 05, 08, మార్చి 01, 00)*

జ. 1) భారతదేశంలో పండే అత్యంత హానికరమైన నల్లమందును బ్రిటీష్ ప్రభుత్వం చైనాలోకి దొంగతనంగా రవాణా చేసేది.

2) దీని వినియోగంపై చైనా ప్రభుత్వం నిషేదం విధించినప్పటికి అవినీతి అధికారుల ద్వారా ఈ వ్యాపారం కొనసాగింది.

3) 1837లో బ్రిటీష్ వ్యాపారులు చైనాలోకి ప్రవేశపెట్టిన 30,000 నల్లమందు పెట్టెలలో 20,000 పెట్టెలను చైనా ప్రభుత్వం నాశనం చేసింది.

4) ఫలితంగా 1839-42, 1857-58 మధ్యకాలంలో చైనాకు, బ్రిటీష్ వారికి మధ్య రెండు నల్లమందు యుద్ధాలు జరిగినవి.

5) రెండవ నల్లమందు యుద్ధంలో చైనా ఓడిపోయి “టియంట్సియాన్” సంధి చేసికొంది.

6) చివరకు చైనా బ్రిటీష్‌వారి నల్లమందు వర్తకాన్ని గుర్తించింది.

2. యూరోపియన్లను ఆకర్షించిన ఇండోనేషియా వనరులు ఏవి ? *(మార్చి 04, 01, జూన్ 04, 06)*

జ. పంచదార, కాఫీ, రబ్బరు, రోప్‌ఫైబర్, క్వయినా, పాయోలిన్ లాంటి వస్తువులు ఐరోపా వారిని ఆకర్షించిన ఇండోనేషియా వనరులు.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. సామ్రాజ్యవాదం తలెత్తడానికి గల కారణములు ఏవి ?
*(మార్చి 06, 03, 00, 99, జూన్ 09, 06, 03, అక్టోబర్ 99)*
2. సామ్రాజ్యవాద రూపాలు, పద్ధతులు ఏవి ? *(జూన్ 05)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. సామ్రాజ్యవాదానికి ముఖ్యమైన ఆధారం ______________ (ఇంగ్లాండు విప్లవం)
*(మార్చి 10, జూన్ 02)*
2. ______________ ను చీకటి ఖండం అంటారు. (ఆఫ్రికా) *(జూన్ 09, మార్చి 00)*
3. 1840లో ఆఫ్రికాను అన్వేషించినది ______________ (లివింగ్‌స్టన్) *(అక్టోబర్ 99)*
4. కాంగోను ఆవిష్కరించినది ______________ (కామెరాన్) *(మార్చి 04, జూన్ 10, 00)*
5. ఇండోనేషియాను వలస రాజ్యంగా చేసికొన్న దేశం ______________ (డచ్) *(మార్చి 03)*
6. ట్రాన్స్‌వాలాను బ్రిటీష్‌వారు జయించిన సం॥ ______________ (1879) *(జూన్ 04)*
7. కాంగో సార్వభౌముడు అను బిరుదు గ్రహించినది ______________ (లియోపోల్డ్-2)
*(మార్చి 01, 02, 07, జూన్ 10, 07)*
8. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధాన అత్యున్నత దశ అని ______________
పేర్కొనెను. (లెనిన్) *(మార్చి 03)*
9. ______________ అను యూరప్ రాజ్యం ఇండోనేషియాపై తుది నియంత్రణ సాధించింది.
(డచ్ (లేదా) హాలెండ్ (లేదా) నెదర్లాండ్) *(మార్చి 99)*
10. వలసల ఏర్పాటులో అగ్రగామిగా ఉన్న దేశం ______________ (ఇంగ్లండు) *(మార్చి 08)*
11. దక్షిణ ఆఫ్రికాలో స్థిరపడిన డచ్ వారిని ______________ అంటారు. (బోయెర్స్) *(జూన్ 08)*
12. "బోయెర్స్" అనగా ______________ (డచ్‌వారు) *(మార్చి 09)*

## 3. సమకాలీన ప్రపంచం

**1 మార్కు ప్రశ్నలు :**

1. మొదటి ప్రపంచ యుద్ధ తక్షణ కారణం ? *(మార్చి 03, 10, జూన్ 01, అక్టోబర్ 99)*

జ. ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండు ఆయన సతీమణి సోఫియా సెర్బియాలో హత్యకు గురియగుట.

2. బాల్కన్ రాజ్యాలు ఏవి ? *(మార్చి 10)*

జ. బోస్నియా, సెర్బియా, రుమేనియా, ఆల్బేనియా, మాంటినిగ్రో మొదలుగునవి.

3. నానా జాతి సమితి రూపశిల్పి ఎవరు ? *(ఏప్రిల్ 08)*

జ. ఉడ్రోవిల్సన్.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి ? *(మార్చి 10, జూన్ 01)*

జ. 1) ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్, సతీమణి సోఫియాతో బోస్నియా దేశాన్ని సందర్శించుట.
2) బోస్నియా రాజధాని సెరయెవొలో వీరు సెర్బ్ జాతి యువకుని చేతిలో 1914 జూన్ 14న హత్యకు గురియగుట.
3) ఆస్ట్రియా, సెర్బియాపై యుద్ధం ప్రకటించుట.

2. నానాజాతి సమితి ప్రధాన ఆశయాలు లేక లక్ష్యాలు ఏవి ? *(మార్చి 04, 05, జూన్ 09)*

జ. 1) అంతర్జాతీయ సహకారంతో ప్రపంచంలో శాంతిభద్రతలు కాపాడుట.

2) ప్రపంచ దేశాలు నిరాయుధీకరణ సూత్రాన్ని పాటించే విధంగా ప్రయత్నించుట.

3) దేశాల మధ్య వివాదాలను సామరస్యంగా, స్నేహపూరిత స్ఫూర్తితో పరిష్కరించుట.

3. బాల్కన్ సమస్య మొదటి ప్రపంచ యుద్ధానికి ఏవిధంగా కారణమైనది ? *(మార్చి 99, జూన్ 06)*

జ. 1) బాల్కన్ ద్వీపకల్పంలో బోస్నియా, సెర్బియా, రుమేనియా, మాంటినిగ్రో దేశాలు టర్కీ సుల్తాను

2) ఆధిపత్యంలో ఉండేవి.

3) ఇచ్చుట పాలితులు (ప్రజలు) క్రైస్తవులు కాగా పాలకులు ముస్లింలు కావడంచేత వారి మధ్య వైరం మొదటి ప్రపంచ యుద్ధానికి ఒక కారణం అయినది.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. మొదటి ప్రపంచ యుద్ధానికి గల కారణములు ఏవి ? *(మార్చి 08, ఏప్రిల్ 08)*
2. 1905 రష్యా విప్లవానికి గల కారణములు ఏవి ? *(మార్చి 99, జూన్ 02)*
3. వర్సెయిల్స్ సంధి షరతులు ఏవి ? *(మార్చి 09, 00, జూన్ 05, 07)*
4. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాలు ఏవి ? *(మార్చి 01, 06)*
5. *నానాజాతి సమితి విజయాలు, వైఫల్యాలు వివరించండి ?* *(మార్చి 10)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. వర్సెయిల్స్ సంధి ________ సం॥లో జరిగింది. (1919) *(మార్చి 02, జూన్ 01, అక్టోబర్ 99)*
2. మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి ________ (వర్సయిల్స్ సంధి) *(జూన్ 00, 03, 06)*
3. రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగిన సం॥ ________ (1917) *(మార్చి 06, జూన్ 02, 07)*
4. నానాజాతి సమితి రూపశిల్పి ________ (ఉడ్రోవిల్సన్) *(మార్చి 10, 01, 04, జూన్ 00, 05)*
5. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ రాజు ________ (విలియం-2) *(మార్చి 05, జూన్ 05)*
6. బోల్షివిక్ పార్టీ స్థాపకుడు ________ (లెనిన్) *(మార్చి 03)*
7. 1894లో విధ్వంసవాదులు జార్ ________ ను హత్యచేసిరి. (అలగ్జాండర్-3) *(మార్చి 99)*
8. లెనిన్ ________ పత్రికకు సంపాదకుడు. (ఇస్క్రా) *(మార్చి 06, జూన్ 02)*
9. రష్యా పార్లమెంటును ________ అంటారు. (డ్యూమా) *(మార్చి 00, 01, జూన్ 03, 07)*
10. వర్సియిల్స్ సంధి మిత్రోరాజ్యాలకు ________ కి మధ్య జరిగింది. (జర్మనీ) *(మార్చి 06)*
11. సింహాసం వదిలిపెట్టిన జార్‌లలో చివరి జార్ ________ (నికోలస్-2) *(మార్చి 01)*
12. నానాజాతి సమితి ప్రధాన కార్యాలయం ________ లో గలదు. (జెనీవా) *(జూన్ 10, 08)*
13. రష్యాను పరిపాలించిన చివరి జార్ ________ (జార్‌నికోలస్-2) *(మార్చి 08)*
14. బోల్షివిక్‌ల నాయకుడు ________ (లెనిన్) *(జూన్ 10, మార్చి 08)*
15. లెనిన్ అసలుపేరు ________ (వ్లాదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్) *(మార్చి 09)*
16. మొదటి ప్రపంచ యుద్ధం ________ సం॥ మొదలైనది. (1914) *(జూన్ 09)*

# 4. రెండో ప్రపంచ యుద్ధం వరకూ ప్రపంచం

**1 మార్కు ప్రశ్నలు :**

1. మీజి పునరుద్ధరణ అనగా నేమి ? *(మార్చి 09, జూన్ 04)*

జ. జపాన్ చక్రవర్తి అధికారాన్ని తిరిగి పునరుద్ధరించడాన్ని మిజి పునరుద్ధరణ అంటారు.

2. అపార్టీడ్ (లేక) జాతి వివక్షత అనగా నేమి ? *(మార్చి 01, 02, 09, జూన్ 03, 06, 05)*

జ. దక్షిణ ఆఫ్రికాలో శ్వేతజాతి ప్రభుత్వం శ్వేతేతర జాతుల పట్ల చూపిన వివక్షతను అపార్టీడ్ అందురు.

3. SWAPO ను విస్తరించుము ? *(మార్చి 00, 05, 07, జూన్ 09, 07)*

జ. సౌత్ వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. ఫాసిజం సిద్ధాంతాలు ఏవి ? *(మార్చి 06, జూన్ 09, 00)*

జ. 1) ఫాసిజం, ప్రజాస్వామ్యానికి, సామ్యవాదానికి వ్యతిరేకం.
2) వ్యక్తి ప్రయోజనం కన్నా దేశ ప్రయోజనంకు అధిక ప్రాధాన్యతనిచ్చింది.
3) దేశానికి ఒకే పార్టీ ఉపయోగకరమని అధికారం ఒకే నియంత చేతిలో ఉండాలని విశ్వసించింది.
4) పాసిస్టులు ప్రపంచంలో తమ జాతి ఉత్తమ జాతి అని విశ్వసిస్తారు.
5) వీరికి శాంతిపట్ల విశ్వాసం లేదు.
6) "స్త్రీకి మాతృత్వం ఎలాగా దేశానికి యుద్ధం అలాగ" అని విశ్వసించిరి.

2. మార్షల్ ప్రణాళిక గురించి వ్రాయుము ? *(మార్చి 10, 08, ఏప్రిల్ 08)*

జ. 1) రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొనుట వలన ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు క్షీణించినవి.
2) ప్రపంచ శాంతి కోసం, ప్రపంచం తిరిగి ఆర్థిక, రాజకీయ స్థిరత్వం సాధించాలి.
3) దీనికిగాను అమెరికా ఆర్థిక సహాయ, సహకారాలు ఇచ్చుటకు చొరవ చూపింది.
4) ఐరోపా దేశాలకు ఆర్థిక సహాయం అందించడానికి అప్పటి అమెరికా రాజ్య కార్యదర్శి జార్జిమార్షల్ 1947లో రూపొందించిన ప్రణాళిక మార్షల్ ప్రణాళిక.

3. స్వాపో అనగానేమి ?

జ. నమీబియాలోని జాతీయవాదులు స్వాతంత్ర్యం కోసం ఏర్పాటుచేసిన సైనిక వ్యవస్థను స్వాపో అంటారు. (సౌత్ వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్)

**4 మార్కుల ప్రశ్నలు :**

1. రెండవ ప్రపంచ యుద్ధం సంభవించడానికి గల కారణాలు ఏవి ? *(మార్చి 03, 05, అక్టోబర్ 99)*
2. రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు వ్రాయండి ? *(జూన్ 06)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. ______________ నాయకత్వంలో 1949లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా అవతరించింది. (మావో) *(మార్చి 06, 09)*
2. నాజీ పార్టీ స్థాపకుడు ______________ (హిట్లర్) *(మార్చి 00, జూన్ 09, 05)*
3. డాన్‌పెడ్రో ______________ దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టెను. (బ్రెజిల్) *(జూన్ 04)*
4. ఫాసిస్ట్ పార్టీని స్థాపించినవాడు ______________ (ముస్సోలిని) *(జూన్ 00)*

5. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం ఏర్పడిన సం॥ __________ (1929) (జూన్ 06)

6. ఉత్తర రొడీషియాకు ప్రస్తుత పేరు __________ (జాంబియా) (మార్చి 10, 01, జూన్ 05)

7. "మెయిన్ కాంఫ్" గ్రంథకర్త __________ (హిట్లర్) (జూన్ 10, 09, మార్చి 99, 04, 05)

8. లాండ్-లీజు బిల్లు ద్వారా అమెరికా __________ కు అన్ని రకాల సహాయం చేయడానికి అంగీకరించింది. (ఇంగ్లాండు) (జూన్ 05)

9. రాబర్ట్‌ముగాబే 1980లో __________ దేశానికి మొదటి అధ్యక్షుడు. (జింబాబ్వే) (మార్చి 10, 04, జూన్ 01)

10. __________ తత్వవేత్త బోధనలపట్ల హిట్లర్ ఆకర్షితుడయ్యెను. (నైషి) (జూన్ 04)

11. నాజీయిజంకు బైబిల్ వంటిది __________ (మెయిన్‌కాంఫ్) (జూన్ 06)

12. ఫాసిస్టుల యూనిఫారమ్ __________ (నల్లచొక్కాలు) (మార్చి 02)

13. నైరుతి ఆఫ్రికా ప్రస్తుత పేరు __________ (నమీబియా) (మార్చి 00)

14. జర్మన్ పార్లమెంటు దిగువ సభను __________ అంటారు. (రీచ్‌స్టాగ్) (అక్టోబర్ 99)

15. ముస్సోలిని నిర్వహించిన పత్రిక __________ (ఇల్‌పాపోలో-డి-ఇటాలియా) (మార్చి 03)

16. బ్రెజిల్ __________ దేశానికి వలస రాజ్యంగా మారింది. (పోర్చుగీసు) (జూన్ 08)

17. లాటిన్ అమెరికాలో రిపబ్లిక్‌ల సంఖ్య __________ (26) (మార్చి 09, జూన్ 08)

18. దక్షిణ రొడీషియా క్రొత్త పేరు __________ (జింబాబ్వే) (జూన్ 10)

## 5. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం

**1 మార్కు ప్రశ్నలు :**

1. NATO విస్తరించుము. (మార్చి 03, జూన్ 10, 01)

జ. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్.

2. ప్రచ్ఛన్న యుద్ధం అనగా నేమి ?

జ. రెండవ ప్రపంచ యుద్ధానంతరం U.S.A. మరియు U.S.S.R. కూటములు ప్రపంచంలో సృష్టించిన ఉద్రిక్తతలను ప్రచ్ఛన్న యుద్ధం అంటారు.

3. సైనిక కూటములు అనగా నేమి ?

జ. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ దేశాలు U.S.A. మరియు U.S.S.R. అధ్యక్షతన రెండు కూటములుగా విడిపోయినవి వీటినే సైనిక కూటములు అంటారు.

4. అలీన విధానం అనగా నేమి ? (జూన్ 00, 03)

జ. ఏ సైనిక కూటమిలో చేరకుండా తటస్థంగా ఉండే విదేశాంగ విధానం.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. మాల్టోవ్ ప్రణాళిక గురించి వ్రాయుము ? (మార్చి 01, 03)

జ. 1) దీనిని అప్పటి రష్యా విదేశాంగ మంత్రి మాల్టోవ్ ప్రతిపాదించెను.

2) కమ్యూనిస్ట్ దేశాలకు ఆర్థిక సహాయం అందించడం ప్రధాన లక్ష్యము.

3) ఈ ప్రణాళికలో కమ్యూనిస్ట్ దేశాలన్నింటికి సభ్యత్వం ఉంటుంది.

2. బాండుంగ్ సమావేశం గురించి వ్రాయుము ? (అక్టోబర్ 99)

జ. 1) వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా దేశాలు తమ దేశాల ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రయత్నించుట జరిగినది.

2) ఈ నేపథ్యంలో 29 ఆసియా, ఆఫ్రికా దేశాలు 1955లో ఇండోనేషియాలోని బాండుంగ్ నగరంలో సమావేశమైనవి.

3) ఈ సమావేశంలో ఆయా దేశాలలో ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవలసిన ఆవశ్యకతను గుర్తించినవి.

4) దేశాల మధ్య ఆర్థిక సహకారం అవసరం అనే ఆకాంక్షను వ్యక్తం చేసిరి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్య సమితి పాత్రను అంచనా వేయండి ?
(మార్చి 99, 01, 02, 04, 05, 08, జూన్ 10, 04, 07)

2. నిరాయుధీకరణకు సంబంధించిన సమస్యలు ఏవి ? (మార్చి 07, 04, 01)

**½ మార్కు ప్రశ్నలు :**

1. తృతీయ కూటమిగా ఏర్పడిన దేశాలు ________ (అలీనదేశాలు)
(మార్చి 07, జూన్ 00, 06)

2. న్యూడీల్ విధానం ప్రవేశపెట్టిన అమెరికా అధ్యక్షుడు ________ (రూజ్‌వెల్ట్)
(మార్చి 02, 03, 06, 07)

3. బ్రసెల్స్ సంధి జరిగిన సం॥ ________ (1948) (జూన్ 08)

4. వార్సా సంధి నిర్వహించిన దేశం ________ (రష్యా) (మార్చి 04)

5. అలీన ఉద్యమ రూపశిల్పి ________ (జవహర్‌లాల్ నెహ్రూ)
(మార్చి 01, 02, జూన్ 04, 07)

6. సూయజ్ కాలువను జాతీయం చేసినది ________ (నాజర్) (మార్చి 02, జూన్ 00, 07)

7. అరబ్బులకు ________ కు మధ్య ఏర్పడిన సమస్య పాలస్తీనా సమస్య. (యూదులు)
(మార్చి 99, 06)

8. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మిత్ర రాజ్యాల సైనిక కమాండర్ ________
(ఐసన్ హెూవర్) (మార్చి 05)

9. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అలీన దేశాలు ________ గా అవతరించినవి.
(తృతీయకూటమి) (జూన్ 02)

10. ________ ప్రణాళిక మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్యగా ప్రారంభించబడింది. (మాల్తోవ్)
(మార్చి 00)

11. వార్సా సంధిని ఏర్పాటుచేసిన దేశం ________ (రష్యా) (మార్చి 01, 03, జూన్ 03)

12. ట్రూమన్ సిద్ధాంతం ద్వారా సహాయం పొందిన దేశాలు ________ (గ్రీస్–టర్కీ)
(జూన్ 03)

13. కాంగో స్వాతంత్ర్యం పొందిన సం॥ ________ (1960) (జూన్ 03)

## 6. భారతదేశ సాంస్కృతిక వారసత్వం - మేధాపరమైన జాగృతి

**1 మార్కు ప్రశ్నలు :**

1. వేదాలు ఎన్ని ? అవిఏవి ? *(జూన్ 09)*

జ. వేదాలు నాలుగు అవి : రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం.

2. గాంధార శిల్పకళ అనగానేమి ?

జ. బౌద్ధమతపరమైన విషయాలకు గ్రీకుకళను జోడించడం.

3. ప్రాచీన కాలంలోని ఆరు హిందుతత్వ సాంప్రదాయాలు ఏవి ? *(జూన్ 06)*

జ. న్యాయం, సాంఖ్యం, వైశేషికం, యోగం, పూర్వమీమాంస, ఉత్తర మీమాంస (వేదాంతం).

4. భక్తి ఉద్యమ సన్యాసులలో ముఖ్యులు ఎవరు ? *(మార్చి 10)*

జ. రామానుజుడు, నింబార్కుడు, మీరాబాయి, కబీరు, తుకారాం, నానక్ మొదలుగునవి.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. అమరావతి శిల్పకళా సంప్రదాయము గురించి వ్రాయుము ? *(మార్చి 03, 09)*

జ. 1) ఇది దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందింది.

2) జగ్గయ్యపేట, అమరావతి, నాగార్జున కొండ ప్రాంతాలలో ఈ శిల్పకళ వృద్ధి చెందింది.

3) చలువరాతి నిర్మాణాలు దాని చుట్టు రెయిలింగ్ ఉండుట ఈ కళ ముఖ్య లక్షణము.

4) ఈ శిల్పకళా సంప్రదాయంలో పద్మాలను అద్భుతంగా చిత్రీకరించిరి.

2. భక్తి ఉద్యమ ముఖ్య సూత్రాలు ఏవి ?

*(జూన్ 00, 05, 07, 09, 10, మార్చి 00, 05, 07, అక్టోబర్ 99)*

జ. 1) ఏకదేవతారాధన, సామాజిక సమానత్వం.

2) విగ్రహారాదన చేయకపోవడం.

3) మతసంస్కారాలను, క్రతువులను వ్యతిరేకించుట.

4) స్వచ్ఛమైన మనస్సుతో అంకిత భావంతో దేవుని ఆరాధించుట.

5) సత్ప్రవర్తన కలిగి స్వచ్ఛమైన జీవితం గడపడం.

3. భారతీయులపై ఆంగ్ల విద్య ప్రభావము ఏమి ? *(జూన్ 04, 08)*

జ. 1) ఆంగ్ల విద్య ద్వారా భారతీయులు ప్రజాస్వామ్య సూత్రాలు అవగాహన చేసికోగలిగిరి.

2) ప్రజాస్వామ్య, హేతువాదయుతమైన దృక్పదం పెంపొందించుకోవడానికి ఉపయోగపడింది.

3) మూఢవిశ్వాస్వాలు, సాంఘిక దురాచారాల నుండి మనస్సు విడిపించుకోవడానికి ఉపయోగపడింది.

4. దక్షిణ భారతీయ దేవాలయాల గురించి క్లుప్తంగా వ్రాయుము ? *(మార్చి 04)*

జ. 1) పల్లవులు నిర్మించిన మండపాలు, పగోడాలు.

2) చోళుల కాలంలో నిర్మించబడిన బృహదీశ్వర ఆలయం రాగితో చేసిన నటరాజ విగ్రహం.

3) పల్లవ నరసింహవర్మ నిర్మించిన మహాబలిపురం.

4) రాజేంద్రచోళుడు నిర్మించిన గంగైకొండ చోళపురం ప్రసిద్ధి చెందినవి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశంలో సాంస్కృతిక ఐక్యతకు దోహదపడిన అంశాలు ఏవి ? *(మార్చి 09, 10 జూన్ 04, 08)*
2. 1857 సిపాయిల తిరుగుబాటు గురించి వ్రాయుము. *(మార్చి 02, 04, 07, 06, జూన్ 09, 10)*
3. భారతీయ శిల్పకళకు మొగలులు చేసిన సేవలు వివరించండి. *(మార్చి 06, అక్టోబర్ 99)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. భారతదేశంలో సతీసహగమనము నిషేదించిన బ్రిటీషు గవర్నర్ జనరల్ ______________ (విలియం బెంటింక్) *(మార్చి 03, జూన్ 03, 05, అక్టోబర్ 99)*
2. వేదాలలో ______________ అతి ప్రాచీనమైనది. (ఋగ్వేదం) *(జూన్ 05)*
3. అజంతా గుహలు ______________ కాలం నాటివి. (గుప్తులు) *(మార్చి 00, 07)*
4. బృహదీశ్వరాలయం ______________ లో గలదు. (తంజావూరు) *(మార్చి 03)*
5. బులంద్ దర్వాజా నిర్మించినది ______________ (అక్బరు) *(జూన్ 02)*
6. మహాబలిపురం ______________ ల శిల్పకళకు మంచి ఉదాహరణ. (పల్లవులు) *(మార్చి 06, జూన్ 03, అక్టోబర్ 99)*
7. భారతదేశంలో ప్రాచీన కాలంనాటి ప్రసిద్ధ ఖగోళ శాస్త్రవేత్త ______________ (ఆర్యభట్టు) *(మార్చి 99, జూన్ 03)*
8. మొగలు సామ్రాజ్య స్థాపకుడు ______________ (బాబరు) *(జూన్ 01)*
9. 1857 తిరుగుబాటు ______________ లో ప్రారంభమైనది. (మీరట్) *(జూన్ 01)*
10. రామకృష్ణ మిషన్ స్థాపించినవాడు ______________ (వివేకానందుడు) *(మార్చి 00, జూన్ 03)*
11. ఢిల్లీలోని ఎర్రకోటను నిర్మించినది ______________ (షాజహాన్) *(మార్చి 01, 06, జూన్ 03)*
12. భారతీయ వైద్య శాస్త్రాచార్యుడు ______________ (చరకుడు) *(జూన్ 04)*
13. కనిష్కుని కాలంనాటి శిల్పకళను ______________ అంటారు. (గాంధార శిల్పకళ) *(మార్చి 09, జూన్ 06)*
14. మహాబలిపురం దేవాలయాలను నిర్మించిన పల్లవరాజు ______________ (నరసింహవర్మ) *(మార్చి 01, 04)*
15. ప్లాసి యుద్ధం జరిగిన సం॥ ______________ (1757) *(మార్చి 02, 10)*
16. కుతుబ్ మీనార్ నిర్మాణం పూర్తిచేసినవాడు ______________ (ఇల్‌తుత్‌మిష్) *(మార్చి 99)*
17. చైనా యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని కాలంలో దర్శించెను ______________ (హర్షుడు) *(అక్టోబర్ 99)*
18. మొగలాయిల చరిత్రలో ______________ కాలంను స్వర్ణయుగం అంటారు. (షాజహాన్) *(జూన్ 08)*
19. ఆర్య సమాజ స్థాపకులు ______________ (దయానంద సరస్వతి) *(మార్చి 09)*
20. మొదటిగా ఇండియా వచ్చిన ఐరోపా వర్తకులు ______________ (పోర్చుగీసువారు) *(జూన్ 09)*
21. భారతదేశంలో అతిప్రాచీన నాగరికత ______________ (సింధునాగరికత) *(జూన్ 10)*

# 7. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం

**1 మార్కు ప్రశ్నలు :**

1. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఎన్ని దశలుగా విభజించిరి ?

జ. మూడు దశలు : మితవాద దశ, అతివాద దశ, గాంధేయ దశ.

2. రౌలత్ చట్టం అనగానేమి ? *(మార్చి 08)*

జ. మాంటేగు ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమాన్ని అణచడానికి 1919లో ప్రవేశపెట్టిన చట్టం.

3. తీన్ కథియా పద్ధతి అనగానేమి ?

జ. చంపారన్ రైతులకు బ్రిటీష్ అధికారులకు నీలి పంట పండించడంలో కుదిరిన ఒప్పందం.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. డ్రైన్ సిద్ధాంతమును వివరింపుము ? *(మార్చి 00, జూన్ 07)*

జ. డ్రైన్ సిద్ధాంతమును దాదాబాయి నౌరోజి ప్రతిపాదించెను. దీనిలో బ్రిటీష్‌వారు భారతదేశ సంపదను ఏవిధంగా తరలించుకు పోతున్నారో ప్రజలకు తెలియ చెప్పెను.

2. ఉప్పు సత్యాగ్రహం (లేక) దండియాత్రను గురించి వ్రాయుము.
*(ఏప్రిల్ 08, మార్చి 06, జూన్ 01, 02, 03)*

జ. 1) 1929 లాహోర్ కాంగ్రెస్ సమావేశంలో శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించాలని తీర్మానించింది.
2) ఈ ఉద్యమం 1930న గాంధిగారి దండియాత్రతో ప్రారంభమయినది.
3) గాంధిగారు సబర్మతి నుండి దండి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించిరి.
4) దండిగ్రామంలో ఉప్పు తయారుచేసి ఉప్పు చట్టాలను ఉల్లంఘించెను.
5) దీనినే ఉప్పు సత్యాగ్రహం అని లేక దండియాత్ర అని అంటారు.

3. సహాయ నిరాకరణోద్యమం గురించి వ్రాయుము ? *(మార్చి 99, జూన్ 03)*

జ. 1) ఈ ఉద్యమం 1920లో ప్రారంభమైనది.
2) ప్రభుత్వంతో స్వచ్ఛందంగా సంబంధాలు వదిలివేయడం, పన్నులు చెల్లించడానికి నిరాకరించడం ఉద్యమంలో భాగాలు.
3) జాతీయ పాఠశాలలు, కళాశాలలు స్థాపించబడినవి.
4) విదేశి వస్తువులను బహిష్కరించిరి.
5) 1922 చౌరీ చౌరా సంఘటనతో గాంధీగారు ఉద్యమాన్ని నిలిపివేసిరి.

4. భారతదేశంలో జాతీయ చైతన్యం పెంపొందడానికి దోహదపడిన అంశాలు ఏవి ? *(మార్చి 08)*

జ. 1) ఆంగ్ల విద్య, పరిపాలన, రాజకీయపరమైన ఏకీకరణ.
2) సమిష్టి దోపిడి, సామాజిక మత సంస్కరణ ఉద్యమాలు.
3) ఆధునిక రవాణా సాధనాల అభివృద్ధి.
4) భారతీయ వార్తా పత్రికలు, రాజకీయ సంఘాల ఆవిర్భావం.

5. రక్షక కవాట సిద్ధాంతం అనగా నేమి ? *(ఏప్రిల్ 08)*

జ. 1) విద్యావంతులైన భారతీయులలోని అసమ్మతికి ఒక రక్షక కవాటాన్ని ఏర్పాటుచేయాలని ఎ.ఓ. హ్యూమ్ భావించెను.

2) చిన్న స్థాయి ఉద్యమాలు భారీ రాజకీయ ఉద్యమాలుగా మారకుండ ఉండటానికి ఒక రాజకీయ సంఘ ఏర్పాటును సూచించెను.

3) ఫలితంగా 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించబడింది.

4) దీనినే రక్షక కవాట సిద్దాంతం అంటారు.

6. హెూం రూల్ ఉద్యమం అనగానేమి ? *(మార్చి 09)*

జ. 1) 1916లో అనిబిసెంట్ అను ఐరిష్ మహిళ ఈ ఉద్యమాన్ని ప్రారంభించెను.

2) ఈ ఉద్యమంలో భాగంగా ప్రజలలో రాజకీయ అవగాహన పెంపొందించడం.

3) రాజకీయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడము.

4) దీనికి గాను కర పత్రాలు ముద్రించి పంచడంలాంటి కార్యక్రమాలు చేపట్టిరి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశంలో జాతీయ చైతన్యం పెంపొందించడానికి దోహదపడిన అంశాలను వివరింపుము. *(మార్చి 02, 04, జూన్ 01, 02, 07)*

2. భారతదేశంలో “వందేమాతం” ఉద్యమం గురించి వ్రాయుము. *(మార్చి 01, 03, 08, జూన్ 06, అక్టోబర్ 99)*

3. భారతదేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం గురించి వ్రాయండి. *(మార్చి 07, జూన్ 02, 03)*

4. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్ర ఏమిటి ? *(మార్చి 00, 05, 10, జూన్ 01, 03, 08, 10)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. మింటో మార్లే సంస్కరణలు ______________ సం॥లో జరిగినవి. (1909) *(జూన్ 05)*

2. అనిబిసెంట్ ______________ దేశస్తురాలు. (ఐర్లాండ్) *(మార్చి 10, 06, జూన్ 10, 01)*

3. హెూంరూల్ ఉద్యమం ప్రారంభించినది ______________ (అనిబిసెంట్) *(మార్చి 05)*

4. మితవాదుల నాయకుడు ______________ (గోపాలకృష్ణ గోఖలే) *(మార్చి 00)*

5. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి అధ్యక్షుడు ______________ (డబ్ల్యు.సి. బెనర్జీ) *(మార్చి 10, 00, జూన్ 07)*

6. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహాన్ని ______________ లో నిర్వహించెను. (1930) *(జూన్ 06)*

7. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించబడిన సం॥ ______________ (1942) *(మార్చి 10, 09, 04, జూన్ 02)*

8. ముస్లీం లీగు స్థాపించబడిన సం॥ ______________ (1906) *(మార్చి 00)*

9. పోలీసు చర్య ద్వారా భారత యూనియన్‌లో విలీనమైన రాజ్యం ______________ (హైదరాబాద్) *(మార్చి 99, జూన్ 01, 05, 09)*

10. ఉప్పు సత్యాగ్రహం ______________ ప్రాంతం నుండి ప్రారంభమైనది. (దండి) *(జూన్ 04)*

11. భారత జాతీయ సైన్యాధిపతి ____________ (సుభాష్ చంద్రబోస్) *(మార్చి 05)*

12. 1866లో తొలి భారత రాజకీయ సంఘాన్ని స్థాపించినవారు ____________ (దాదాబాయినౌరోజి) *(జూన్ 08)*

13. వందేమాతర ఉద్యమం జరిగిన సం॥ ____________ (1905) *(మార్చి 09)*

14. "వందేమాతరం" గీతాన్ని రచించినది ____________ (బకించంద్ర చటర్జీ) *(జూన్ 09)*

# CIVICS

## 1. ఒక జాతిగా భారతదేశము

**1 మార్కు ప్రశ్నలు :**

1. సమాఖ్యావాదం అంటే ఏమిటి ? *(మార్చి 10, జూన్ 06)*

జ. రెండు రకాల ప్రభుత్వాలు కలిగి యుండి అధికారాల పంపిణి జరిగియున్న పరిపాలన వ్యవస్థను సమాఖ్యావాదం అంటారు.

2. సామాజిక న్యాయం అంటే ఏమిటి ? *(మార్చి 03)*

జ. సామాజిక క్రమతను పెంపొందించి సమాజ సంక్షేమానికి తోడ్పడునది సామాజిక న్యాయం.

3. సమ న్యాయపాలన అనగానేమి ? *(మార్చి 99, జూన్ 09)*

జ. చట్టాలు, శాసనాల ప్రాతిపదికపై ప్రభుత్వాన్ని నిర్వహించుట.

4. లౌకికతత్వం అనగా నేమి ?

జ. రాజ్యపాలన నిర్వహణలో మతాల ప్రమేయం లేకుండుటయే లౌకికతత్వం.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. సమన్యాయపాలన అనగా నేమి ? అందలి ముఖ్య లక్షణాలు ఏవి ? *(మార్చి 07, 09, 02, జూన్ 03, 01)*

జ. 1) చట్టాలు, శాసనాల ప్రాతిపదికపై ప్రభుత్వ నిర్వహణ సమన్యాయపాలన.
2) సాధారణ న్యాయస్థానాలు చేయు ఒకే విధమైన శాసనాలు అందరికీ వర్తిస్తాయి.
3) పాలకులకంటే చట్టానికే ప్రాధాన్యత.
4) చట్టాలను అతిక్రమించిన సందర్భంలోనే పౌరుడు శిక్షించబడాలి.
5) ఏ వ్యక్తికి ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక హక్కులు ఉండవు.

2. జాతీయ సమైక్యతను పెంపొందించుటలో రాజకీయ పార్టీల పాత్ర ఏమి ? *(మార్చి 03, 04, జూన్ 07)*

జ. 1) రాజకీయ పార్టీలు వివిధ ప్రాంతాల, మతాల, కులాల, తెగల ప్రజలను తమ సభ్యులుగా చేర్చుకొంటాయి.
2) ఉమ్మడి సమస్యలపై ఇవి ప్రజలను సేకరిస్తారు, ఉద్యమిస్తారు.
కాబట్టి వారిలో తామంతా ఒక్కటే అనే సమైక్యతా భావన పెంపొందుతుంది.

3. సామాజిక న్యాయసాధనకు మన దేశం చేపట్టిన చర్యలు ఏవి ? *(మార్చి 09, జూన్ 08)*

జ. 1) అస్పృశ్యత నిషేదించబడింది.
2) సామాజిక న్యాయ సూత్రాల ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించబడినది.

3) జమిందారీ వ్యవస్థ రద్దుచేసి, భూసంస్కరణలు అమలు చేసిరి.

4) సంపద కేంద్రీకృతం కాకుండా ఉండే చట్టాలు చేసిరి.

5) పేదలకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో ఉపాధి అవకాశాలు కల్పింబడినవి.

4. లౌకిక వాదంలోని ముఖ్య భావాలు తెలుపండి ? *(జూన్ 10)*

జ. 1) రాజ్యపాలన విషయంలో మత ప్రమేయం లేకుండుట.

2) ప్రజల మతవిశ్వాసాలలో ప్రభుత్వం జోక్యంచేసి కోదు.

3) శాంతికి భంగం కలిగించే మత విశ్వాసాలు పాటించరాదు.

4) ప్రభుత్వ, ప్రభుత్వ గ్రాంటు పొందు విద్యా సంస్థలలో మత బోధ నిషేదించబడినది.

5. సమాఖ్యవాదం అంటే ఏమిటి ? *(ఏప్రిల్ 08, జూన్ 02, 05)*

జ. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య రాజ్యాంగ రీత్యా అధికారాలు పంపిణీ జరిగి జాతీయ సమైక్యత మార్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పయనించడమే సమాఖ్యవాదం.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. జాతీయ సమైక్యత అనగా నేమి ? జాతీయ సమైక్యతను పెంపొందించు అంశాలు ఏవి ?
*(మార్చి 03, జూన్ 08, 01, 03, 05, అక్టోబర్ 99, మార్చి 05)*

2. భారతదేశం వివిధ సంస్కృతుల సమ్మేళనము అని ఎలా చెప్పగలవు ?
*(మార్చి 07, 04, 01, 00, జూన్ 10, 07, 00)*

3. భారతదేశం ప్రజాస్వామ్యానికి ఎలా కట్టుబడియుంది ? *(మార్చి 10, జూన్ 02, 04)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. ప్రపంచంలో జనాభాలో మొదటి స్థానంగల దేశం ________ (చైనా) *(జూన్ 00)*

2. భారత రాజ్యాంగంచే ________ భాషలు గుర్తించబడినవి. (22)
*(మార్చి 00, 06, 09, జూన్ 01)*

3. మన దేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎన్ని ________
(28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు) *(జూన్ 02)*

4. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సం॥ ________ (1950)
*(మార్చి 10, జూన్ 10, 01, 05)*

5. భారత పౌరులకు ఓటు హక్కు ________ సం॥ వారికి కల్పించబడింది. (18 సం॥)
*(మార్చి 04)*

6. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన దీనిలో ప్రధానమైనది ________
(సమాఖ్య ప్రభుత్వం) *(మార్చి 05)*

7. మత వ్యవహారాల నుండి రాజ్యాన్ని వేరుచేయడం ________ (లౌకికవాదం)
*(మార్చి 01, 09, జూన్ 01, అక్టోబర్ 99)*

8. భారతదేశ అధికార భాష ________ (హింది) *(జూన్ 06)*

9. ప్రపంచ భాషలలో తెలుగుభాష స్థానం ________ (16వ) *(జూన్ 02, 05)*

10. భారతదేశంలో జాతీయ సమైక్యతా ప్రక్రియను ప్రతిబింబించే వివాదం ________
(భిన్నత్వంలో ఏకత్వం) *(జూన్ 00, 06)*

11. ప్రాచీన భారతదేశంలో ప్రజలంతా సమానులు అని ప్రభోదించిన మతం ________ (బౌద్ధమతం) *(మార్చి 99, 06)*
12. I.A.S. విస్తరింపుము ________ (భారతీయ పరిపాలనా సేవ) *(మార్చి 01, 04, 05, 10, జూన్ 01, 05)*
13. I.P.S. అనగా ________ (భారతీయ పోలీస్ సేవా) *(జూన్ 10, మార్చి 07)*
14. చట్టం ముందు ప్రతి వ్యక్తిని సమానంగా చూసినపుడు ఆ పరిపాలనను ________ అంటారు (సమన్యాయపాలన) *(జూన్ 08)*
15. లౌకిక రాజ్యం అంటే ________ (మత ప్రమేయం లేనిది) *(జూన్ 10, 09)*
16. భారతదేశంలో గల పౌరసత్వం ________ (ఏక) *(జూన్ 10)*

## ౨. భారతీయ ప్రజాస్వామ్యం

**1 మార్కు ప్రశ్నలు :**

1. ప్రజాస్వామ్యం అంటే ఏమిటో వివరించండి ? *(మార్చి 01, 05, అక్టోబర్ 99)*

జ. ప్రజాస్వామ్యం గ్రీకు పదాలైన డెమోస్, క్రేషియో పదాల నుండి పుట్టినది. డెమోస్ అనగా ప్రజలు అని క్రేషియో అనగా పరిపాలన అని అర్థం. అనగా ప్రజల పరిపాలననే ప్రజాస్వామ్యం.

(లేదా)

ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం ప్రజాస్వామ్యం – అబ్రహం లింకన్.

2. సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు అనగా నేమి ? *(జూన్ 01, 07, అక్టోబర్ 99)*

జ. కుల, మత, జాతి, లింగ వివక్షత లేకుండా 18 సం॥ నిండిన ప్రతి వారికి ఓటు హక్కు కలిపించుటను సార్వత్రిక వయోజన ఓటు హక్కు అంటారు.

3. జాతీయ సమైక్యత అనగా నేమి ? (యూనిట్–1 ప్రశ్న)

జ. స్వేచ్ఛ సమానత్వాల ప్రాతిపదికపై వివిధ వర్గాల జనావళిని ఒకే తాటిపై తీసుకువచ్చుట.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. సాధారణ ఎన్నికలలో జరుగు అనుచిత వ్యవహారాలు పేర్కొనుము. *(మార్చి 04, 05, 07, జూన్ 10, 07)*

జ. 1) లంచాలు, బహుమతులు ఇవ్వడం.
2) కులం, మతం పేరుపై ఓట్లను అర్పించడం.
3) ప్రభుత్వ యంత్రాంగ సహాయం పొందుట.
4) అధిక ధనాన్ని ఖర్చుచేయుట.
5) పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకురావడం.

2. సాధారణ, మధ్యంతర ఎన్నికలకు మధ్య గల బేధమేమి ? *(ఏప్రిల్ 08, మార్చి 06, 99, జూన్ 04, 03, 08)*

జ. 1) సాధారణ ఎన్నికలు : ఒక నిర్ణీతకాల పరిమితి ననుసరించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకొనే ప్రక్రియను సాధారణ ఎన్నిక అంటారు.
2) మధ్యంతర ఎన్నికలు : రెండు సాధారణ ఎన్నికల మధ్య కాలంలో ఏర్పడు ఖాళీలకు ఎన్నికలు నిర్వహించు ప్రక్రియ.

3. జాతీయ, రాష్ట్రస్థాయి పార్టీలు అనగా నేమి ? *(మార్చి 02, 06, జూన్ 06)*

జ. రాష్ట్రస్థాయి పార్టీ : లోక్‌సభ, రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో పాల్గొని పోలైన ఓట్లలో కనీసం 4% ఓట్లు పొందిన పార్టీని రాష్ట్రస్థాయి (లేదా) ప్రాంతీయ పార్టీ అంటారు. ఉదా : T.D.P., T.R.S., A.G.P. etc.

జాతీయ పార్టీ : కనీసం నాలుగు రాష్ట్రాలలో జరిగిన లోక్‌సభ, శాసన సభకు జరిగిన ఎన్నికలలో పోటీచేసి పోలైన ఓట్లలో కనీసం 4% ఓట్లు పొంది గుర్తింపబడిన పార్టీని జాతీయ పార్టీ అంటారు. ఉదా : కాంగ్రెస్, BJP, CPI, CPM etc.

4. ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికల మధ్య బేధం తెలుపండి ? *(మార్చి 10)*

జ. ప్రత్యక్ష ఎన్నిక : లోక్‌సభ, రాష్ట్రశాసన సభలకు ప్రజాప్రతినిధులను ఓటు హక్కు ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకొనుట. ఉదా : MLA, MP etc.

పరోక్ష ఎన్నిక : ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఇతర ప్రతినిధులను ఎన్నుకొను విధానం పరోక్ష ఎన్నిక. ఉదా : రాజ్యసభ సభ్యులు, రాష్ట్రపతి ఎన్నిక etc.

5. భారతదేశంలో ఎన్నికల సంఘం నిర్వహించు విధులు ఏవి ? *(మార్చి 03, జూన్ 06)*

జ. 1) ఓటర్ల జాబితాలు సిద్ధం చేయించి పునఃపరిశీలన చేయిస్తుంది.
2) నిర్ణీత కాలవ్యవధి ననుసరించి ఎన్నికలు నిర్వహిస్తుంది.
3) ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించుటకు ప్రయత్నిస్తుంది.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతీయ ఎన్నిక విధానంను వివరించుము ? *(మార్చి 05, 07, 09, జూన్ 00, 03, 06)*
2. ప్రజాస్వామ్య ప్రాతిపదిక సూత్రాలు ఏవి ? *(మార్చి 00, 04, 08, జూన్ 04, 08, 06)*
3. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి ? మన దేశం ప్రజాస్వామ్య దేశమని ఎట్లు చెప్పగలవు ? *(జూన్ 10)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. లోక్‌సభ సభ్యుల పదవీకాలం ______________ (5 సం॥) *(మార్చి 99, 09)*
2. ప్రజాస్వామ్యం అనే పదం ______________ భాష నుండి తీసుకోబడింది. (గ్రీకు) *(జూన్ 03, అక్టోబర్ 99)*
3. మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సం॥ ____________ (1952) *(జూన్ 09, మార్చి 03, 04)*
4. పోలింగ్ బూత్ అధికారి (లేదా) పోలింగ్ కేంద్ర అధికారి ______________ (ప్రిసైడింగ్ ఆఫీసర్) *(మార్చి 01, 02, 05)*
5. మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగిన సం॥ ______________ (1884) *(జూన్ 02, 07)*
6. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ____________ (ఇండియా) *(మార్చి 08, జూన్ 04)*
7. భారత పౌరులకు ఓటు హక్కు __________ సం॥ వారికి కల్పించబడింది. (18 సం॥) *(మార్చి 04)*
8. భారతదేశంలో ______________ పాలన గలదు. (పార్లమెంటరీ పాలన) *(జూన్ 05)*
9. కేంద్రంలో ఎగువ సభ ______________ (రాజ్యసభ) *(జూన్ 06)*
10. ప్రజాస్వామ్యంలో అత్యున్నత అధికారం ______________ (ప్రజలదే) *(మార్చి 99)*

11. ఎలక్టొరేట్ అంటే __________ (ఓటర్ల సముదాయం) (మార్చి 03, 04, 05, 09, జూన్ 04)
12. ఒక నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించే అధికారి __________ (రిటర్నింగ్ అధికారి) (అక్టోబర్ 99)
13. మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగిన సం॥ __________ (1952) (మార్చి 07, జూన్ 02, అక్టోబర్ 99)
14. రాజ్యసభ సభ్యులు __________ పద్ధతిలో ఎన్నిక కాబడతారు. (పరోక్ష) (మార్చి 01)
15. పోలింగ్ కేంద్రాన్ని నిర్వహించు అధికారి __________ (ప్రిసైడింగ్ అధికారి) (మార్చి 07, జూన్ 05)
16. రాజకీయ పక్షాలకు చిహ్నాలను కేటాయించేది __________ (ఎన్నికల సంఘం) (జూన్ 06)
17. భారతదేశ ప్రస్తుత ఎన్నికల కమీషనర్ __________ (ఎస్.వై. ఖురేషి) (మార్చి 10, 02)
18. రాజ్యాంగంలో వయోజన ఓటు హక్కు గురించి __________ అధికరణ తెలియచేయుచున్నది. (ఆర్టికల్ 326) (జూన్ 08)

## 3. నేడు మనదేశం ఎదుర్కొంటున్న సవాళ్ళు

**1 మార్కు ప్రశ్నలు :**

1. ప్రాంతీయతత్వం అనగానేమి ? (మార్చి 06, జూన్ 10, 02)

జ. తమ భాష, ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, ఆర్థికాంశాలు, జీవన విధానాలు పరిరక్షించుకోవాలనే ఒక ప్రాంతం యొక్క భావననే ప్రాంతీయతత్వం అంటారు.

2. పిల్లల హక్కులు ఏవి ? (మార్చి 01, జూన్ 03)

జ. జీవించే హక్కు, రక్షణ హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కు.

3. కులతత్వం అంటే ఏమిటి ? (మార్చి 10, ఏప్రిల్ 08)

జ. నిమ్నకులాల వారికన్నా తామే అధికులం అనుకునే ఉన్నత కులాల భావనను కులతత్వం అంటారు.

4. హెబియస్ కార్పస్‌రిట్ అనగా నేమి ? (మార్చి 02)

జ. అన్యాయమైన అరెస్టులను నియంత్రించే రిట్.

5. లంచగొండితనము అనగా నేమి ? (మార్చి 09, 08, జూన్ 10, 05)

జ. తప్పుడు పద్ధతులు, చట్టబద్ధం కాని విధానాలు, ఇతరులను మోసం చేయుట ద్వారా అన్యాయంగా డబ్బు సంపాదించుట.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. బాలల హక్కులు ఏవి ? (మార్చి 02, 07, 09, జూన్ 07)

జ. 1) జీవించె హక్కు.
2) రక్షణ హక్కు.
3) అభివృద్ధి హక్కు.
4) భాగస్వామ్యపు హక్కు.

2. స్వేచ్ఛ హక్కులోని ఆరు హక్కులు ఏవి ? (మార్చి 04)

జ. 1) భావ వ్యక్తీకరణ హక్కు.
2) శాంతియుతంగా గుమి కూడే హక్కు.

3) సంఘాలు ఏర్పరచుకొనే హక్కు.

4) దేశంలో ఏ ప్రాంతం అయినా సందర్శించే హక్కు.

5) దేశంలో ఏ ప్రాంతంలోనైన నివసించే హక్కు.

6) ఏ ఉద్యోగమైన, వ్యాపారం, వృత్తి చేసికొనే హక్కు.

3. రాజకీయ క్షేత్రంలో స్త్రీల ప్రస్తుత స్థానం వివరించండి. *(ఏప్రిల్ 08, మార్చి 00)*

జ. 1) అత్యున్నత రాజకీయ పదవులలో స్త్రీలకు అవకాశం లభిస్తుంది.

2) స్త్రీలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకొంటున్నారు.

3) ఓటు హక్కు వినియోగించుటలో స్వతంత్రంగా ఆలోచించ గలగుతున్నారు.

4) సుమారు 75,000 వేల మంది స్త్రీలు స్థానిక సంస్థలకు ప్రస్తుతం అధ్యక్షులుగా ఉన్నారు.

4. మాదక ద్రవ్యాలకు బానిసకావడం వలన కలిగే ప్రమాదాలు ఏవి ? *(మార్చి 03)*

జ. 1) మాదక ద్రవ్య వ్యసనం జీవితాలను బలి తీసుకొంటుంది.

2) వీటి సేకరణ కోసం యువత అడ్డదారులు త్రొక్కుతారు.

3) వ్యసనపరులు వాంతులు, వికారం, నిద్రలేమికి గురి అవుతారు.

4) అరెస్టు భయం వెంటాడుతుంది.

5) సంక్రమణ వ్యాధులతోపాటు, అపస్మారకం, గుండె ఆగిపోవడం లాంటి ప్రమాదాలు సంభవిస్తాయి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యాన్ని సాధించడానికి తీసుకోవలసిన చర్యలు ఏవి ?
*(మార్చి 99, 00, 01, 02, 08, జూన్ 03, 05, 07)*

2. మన దేశంలో కులతత్వాన్ని మట్టు బెట్టడానికి ఏం చేయాలి ? *(జూన్ 00, 01, 07)*

3. S.C., S.T. వారి స్థితి గతులను మెరుగు పరచడానికి తీసుకోవలసిన చర్యలు ఏవి ?
*(ఏప్రిల్ 08, మార్చి 04, 05, 07, జూన్ 02, 04)*

4. మన దేశంలో స్త్రీల భవిష్యత్ చిత్రాన్ని వివరించండి. *(మార్చి 03, 07, జూన్ 10, 07)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. వరకట్న నిషేధచట్టం చేసిన సం॥ ______________ (1961)
*(మార్చి 02, 07, 09, జూన్ 10, 01, 03, 09)*

2. జాతీయ అక్షరాస్యతా ప్రచార దళము స్థాపించిన సం॥ ______________ (1988)
*(మార్చి 99, 00, 04, 05)*

3. 2001 లెక్కల ప్రకారం మన దేశ అక్షరాస్యత రేటు ______________ (65.38%) *(మార్చి 03, 04)*

4. జాతీయ బాలల విధానం ప్రకటించబడిన సం॥ ______________ (1974) *(జూన్ 04)*

5. రాజ్యాంగంలో ______________ ఆర్టికల్ జీవించే హక్కును సూచిస్తుంది. (21వ)
*(జూన్ 01, మార్చి 04)*

6. దేశం మొత్తం జనాభాలో షెడ్యూలు కులాల శాతం ______________ (18%)
*(మార్చి 10, జూన్ 02)*

7. భూమి పుత్రులు అనే భావన ______________ లో ఒక అంశము. (ప్రాంతీతత్వం)
*(మార్చి 10, జూన్ 02)*

8. భాషా ప్రాతిపదికపై ఏర్పడిన మొదటి రాష్ట్రం ____________ (ఆంధ్ర రాష్ట్రం) *(మార్చి 03)*
9. మత స్వాతంత్రపు హక్కు ____________ కి చెందింది. (ప్రాధమిక హక్కు) *(జూన్ 05)*
10. మన దేశంలో శ్రమ విభజనతోపాటు శ్రామికుల విభజన గలదని చెప్పినవాడు ____________ (అంబేద్కర్) *(మార్చి 99)*
11. ఆంధ్ర రాష్ట్రం అవతరించిన సం॥ ____________ (అక్టోబరు 1, 1953) *(మార్చి 02, 05)*
12. బాలికల కనీస వివాహ వయస్సు ____________ (18 సం॥) *(జూన్ 10, 05)*
13. రాజ్యాంగంలో ____________ అధికరణ చిన్న పిల్లలను కఠినమైన పనుల నుండి దూరం చేయమని తెలియచేస్తుంది. (24వ అధికరణ) *(అక్టోబర్ 99, మార్చి 03)*
14. జీవించే హక్కు గురించి తెలియ చేయు అధినియమం ____________ (21వ అధి నియమం) *(జూన్ 01)*
15. అకారణంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయించడానికి కల్పించిన అవకాశం ____________ (హెబియస్ కార్పస్ రిట్) *(మార్చి 01)*
16. "అందరికీ విద్య" కార్యక్రమం ప్రకటించబడిన సం॥ ____________ (1990) *(జూన్ 06)*
17. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినం ____________ (నవంబరు 1, 1956) *(జూన్ 07)*
18. స్త్రీల అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం ____________ (బీహారు) *(మార్చి 08)*
19. ____________ రాష్ట్రం అతి తక్కువ అక్షరాస్యత గల రాష్ట్రం. (బీహారు) *(జూన్ 08, 09)*
20. స్వేచ్ఛ హక్కు ____________ విధాలైన స్వేచ్ఛలకు అవకాశమిస్తుంది. (ఆరు) *(జూన్ 08)*
21. ____________ ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగింది. (భాషా) *(మార్చి 10, జూన్ 08)*
22. అంటరానితనము (అస్పృశ్యతను) నిరోధించు అధినియమం ____________ (17) *(మార్చి 09)*

## 4. భారతదేశం - ఐక్యరాజ్య సమితి - ప్రపంచ సమస్యలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. C.T. B.T. విస్తరించుము ? *(మార్చి 07, 04, 05, జూన్ 10, 00, 02)*

 జ. సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం.

2. W.H.O. విస్తరింపుము ? *(జూన్ 06)*

 జ. ప్రపంచ ఆరోగ్య సంస్థ.

3. SAARC విస్తరించుము. *(జూన్ 06)*

 జ. దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకార మండలి.

4. IBRD విస్తరించుము ? *(మార్చి 99, 06)*

 జ. దేశాల పునర్నిర్మాణానికి, అభివృద్ధికి అంతర్జాతీయ బ్యాంక్ దీనినే "ప్రపంచ బ్యాంక్" అంటారు.

5. W.T.O. విస్తరించుము. *(మార్చి 02, జూన్ 03)*

జ. ప్రపంచ వాణిజ్య సంస్థ.

6. I.M.F. విస్తరింపుము. *(ఏప్రిల్ 08, జూన్ 04)*

 జ. అంతర్జాతీయ ద్రవ్యనిధి.

7. వీటో అధికారం అంటే ఏమిటి ? *(జూన్ 05)*

జ. భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలకు గల ప్రతి నిషేధించే అధికారం.

8. అలీన విధానం అనగానేమి ? *(మార్చి 10, 04, జూన్ 07)*

జ. ఏ సైనిక కూటమిలో చేరకుండా తటస్థంగా వుండే విదేశాంగ విధానం.

9. మూడవ ప్రపంచం అంటే ఏమిటి ? *(మార్చి 10, 03, జూన్ 07)*

జ. ఇటీవల స్వాతంత్ర్యం పొందిన అభివృద్ధి చెందుచున్న ఆసియా, ఆఫ్రికా దేశాలను మూడవ ప్రపంచం అంటారు.

10. UNCTAD విస్తరించుము. *(జూన్ 08)*

జ. ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సమావేశం.

11. కామన్‌వెల్తు కూటమి అనగా నేమి ? *(మార్చి 09)*

జ. బ్రిటీష్‌వారు పాలించిన వలస రాజ్యాల కూటమి.

12. NIEO విస్తరించుము. *(మార్చి 09)*

జ. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ.

13. UNESCO విస్తరింపుము.

జ. ఐక్యరాజ్య సమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ.

14. UNICEF విస్తరింపుము. *(మార్చి 10)*

జ. అంతర్జాతీయ బాలల నిధి.

15. పర్యావరణం అనగా నేమి ? *(మార్చి 08)*

జ. మానవాళి అస్థిత్వాన్ని, అభివృద్ధిని, పరిసరాలను ప్రభావితం చేయు అన్ని అంశాలను పర్యావరణం అంటారు.

16. విదేశాంగ విధానం అనగా నేమి ? *(జూన్ 04, 08)*

జ. అంతర్జాతీయ రంగంలో జాతీయ ఆసక్తులను కాపాడు కోవడానికి వీలైనంత స్థాయిలో అభివృద్ధి చెందడానికి వివిధ దేశాల మధ్య సంబంధాలు విస్తరించడానికి ఉద్దేశ్యపూరకంగా ఎంపిక చేసికొన్న మార్గదర్శక సూత్రాలు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. సార్క్ ఆశయాలు ఏవి ? *(జూన్ 08, మార్చి 01, 06, 10)*

జ. 1) దక్షిణ ఆసియా ప్రజల సంక్షేమం, జీవన ప్రమాణం పెంచుట.
2) దేశాల మధ్య ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రగతి, సాంస్కృతిక బంధాలు సాధించుట.
3) స్వావలంబన విధానాలు ప్రోత్సహించుట.
4) సభ్య దేశాలు పరస్పర విశ్వాసంతో ఇతర దేశాల సమస్యలు అవగాహన చేసికొనుట.
5) దేశాల మధ్య ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక రంగాలలో సహకారం పెంపొందించుట.

2. ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు ఏవి ? *(మార్చి 02, జూన్ 06)*

జ. 1) యుద్ధాల వలన కలిగే విపత్తుల నుండి రాబోవు తరాలవారిని రక్షించుట.
2) మానవుల ప్రాథమిక హక్కులపై విశ్వాసాన్ని ప్రకటించుట.

3) ప్రపంచ దేశాలలోని స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించుట.
4) అంతర్జాతీయ న్యాయ సూత్రాల ద్వారా సమన్యాయానికి పాటుపడుట.
5) సమాజ అభివృద్ధికి, అత్యుత్తమ జీవన ప్రమాణాలకు కృషి చేయుట.

3. పంచశీల అనగా నేమి ? *(జూన్ 02, 05, 09, మార్చి 99)*

జ. 1) 1954 సం॥లో భారత్–చైనా మధ్య జరిగిన ఒప్పందం పంచశీల.
2) ఇతరుల అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చరాదు.
3) ఇరు దేశాల వారి ప్రాదేశిక సమగ్రతను, సమైక్యతను, సార్వభౌమ అధికారాన్ని గౌరవించాలి.

4. భారత దేశ విదేశాంగ విధానం యొక్క ప్రాతిపదిక (లేదా) మూల సూత్రములు ఏవి ? *(మార్చి 03, 08)*

జ. 1) వలస వాదాన్ని ప్రతిఘటించుట.
2) దేశాల సమానత్వం, స్వేచ్ఛ శాంతి గల ప్రపంచం.
3) యుద్ధాలు, తగాదాలు లేని ప్రపంచం.
4) అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనుట.
5) సమానత్వ భావనపై దేశాల మధ్య పరస్పర సహకారం.

5. ఐక్యరాజ్య సమితిలోని ప్రధాన అంశాలు ఏవి ? *(మార్చి 00, జూన్ 10, 01)*

జ. 1) సాధారణ సభ.
2) భద్రతా మండలి.
3) ఆర్థిక, సామాజిక మండలి.
4) ధర్మకర్తృత్వ మండలి.
5) అంతర్జాతీయ న్యాయస్థానం.
6) కార్యదర్శివర్గం.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశం అలీన విధానంను ఎందుకు ఎంపిక చేసికొందో వివరింపుము. *(మార్చి 05, 99, జూన్ 00, 02, 08)*
2. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను వివరింపుము. *(మార్చి 99, 00, 08)*
3. పర్యావరణ కాలుష్యం సమతుల్యతా క్షీణతలవలన ఉత్పన్నమగు సమస్యలు ఏవి ? *(జూన్ 10, మార్చి 03, 06)*
4. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు ఏవి ? *(జూన్ 03, 09, అక్టోబర్ 99)*
5. ఐక్యరాజ్య సమితిలో భారతదేశం పాత్రను వివరింపుము. *(మార్చి 99, జూన్ 03, 08)*
6. ఐక్యరాజ్య సమితి ప్రధాన అంగాలను పేర్కొనుము. *(మార్చి 10, 08, ఏప్రిల్ 08)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. భారతదేశ విదేశాంగ విధాన రూప శిల్పి ______________ (జవహర్‌లాల్ నెహ్రూ) *(మార్చి 10, 99, జూన్ 03)*
2. వీటో అధికారం గల ఐక్యరాజ్య సమితి అంగం ______________ (భద్రతామండలి) *(మార్చి 99)*
3. 1983 సం॥ కామన్‌వెల్త్ కూటమి మొదటి సమావేశం జరిగిన నగరం ______________ (ఢిల్లీ) *(జూన్ 00, 04, 05)*

4. ______________ లో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం గలదు. (న్యూయార్క్)
*(మార్చి 00, 08, 09)*

5. సార్క్ మొదటి సమావేశం జరిగిన సం॥ ______________ (1985) *(జూన్ 02, 06)*

6. అంతర్జాతీయ న్యాయస్థానం గల దేశం ______________ (నెదర్లాండ్స్) *(జూన్ 07)*

7. సార్క్ (SAARC) మొదటి సమావేశం జరిగిన ప్రాంతం ______________ (ఢాకా) *(మార్చి 03, 07)*

8. అంతర్జాతీయ న్యాయస్థానం ______________ లో ఉంది. (హేగ్) *(మార్చి 10, 01, జూన్ 00, 05)*

9. అంతర్జాతీయ న్యాయస్థానంలోని న్యాయమూర్తుల పదవీ కాలం ______________ (9 సం॥లు)
*(జూన్ 03, అక్టోబర్ 99, మార్చి 02)*

10. ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించిన తేది ______________ (1945, అక్టోబర్ 24) *(మార్చి 06, జూన్ 01)*

11. బంగ్లాదేశ్ ఏర్పడిన సం॥ ______________ (1971) *(మార్చి 05, జూన్ 10, 01)*

12. భారత్ – చైనా యుద్ధం జరిగిన సం॥ ______________ (1962) *(మార్చి 99, జూన్ 02, 05)*

13. ఐక్యరాజ్య సమితి ప్రకటన పత్రం రూపొందించబడిన నగరం ______________ (శాన్ ఫ్రాన్సిస్కో)
*(మార్చి 99)*

14. ఐక్యరాజ్య సమితి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ______________ (బాన్‌కీమూన్)
*(మార్చి 99, 00, 04, 05, జూన్ 10, 02)*

15. ఐక్యరాజ్య సమితి దినోత్సవం ______________ (20-10-1945) *(అక్టోబర్ 99)*

16. ప్రపంచ మానవ హక్కుల దినం ______________ (డిశంబర్ 10) *(మార్చి 02, జూన్ 04, 06)*

17. భారత్, చైనా సరిహద్దు రేఖను ______________ అంటారు. (మెక్‌మోహన్‌రేఖ)
*(మార్చి 09, జూన్ 01)*

18. ______________ లో భారతదేశంకు శాశ్వత సభ్యుత్వం గలదు. (I.L.O.) *(జూన్ 08)*

19. సార్క్ సభ్య దేశాల సంఖ్య ______________ (8) *(మార్చి 08)*

20. బ్రిటీష్‌వారు పాలించిన వలస రాజ్య కూటమి ______________ అంటారు.
(కామన్‌వెల్త్ కూటమి) *(జూన్ 08)*

21. భారతదేశ విదేశాంగ విధానము ______________ (అలీన విధానం) *(మార్చి 08)*

22. UNESCO అనగా ______________ (ఐక్యరాజ్య సమితి, విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ)
*(మార్చి 09)*

23. ఐక్యరాజ్య సమితి ముఖ్య ఉద్దేశ్యము ______________ (అంతర్జాతీయ శాంతిని పెంపొందించుట)
*(జూన్ 09)*

24. మానవాళి అస్తిత్వాన్ని, పరిసరాలను ప్రభావితం చేసే అంశాలను ______________ అంటారు.
(పర్యావరణం) *(జూన్ 09)*

25. విల్లీ–బ్రాంట్ కమీషన్ నివేదిక వెలువడిన సం॥ ______________ (1980) *(జూన్ 10)*

## 5. రవాణా విద్య

**1 మార్కు ప్రశ్న :**

1. రోడ్లను ఉపయోగించుటలో భద్రతా చర్యలు ఎందుకు అవసరం ? *(జూన్ 10, అక్టోబర్ 99)*

జ. రోడ్లపై జరుగు ప్రమాదాలను నివారించడానికి భద్రతా చర్యలు అవసరం.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. రోడ్లను ఉపయోగించుటలో భద్రతా చర్యలు పాటించుట ఎందుకు అవసరం ?
*(మార్చి 99, 05, 09, జూన్ 09, 07, 03, 02, అక్టోబర్ 99, ఏప్రిల్ 08)*

జ. పెరుగుచున్న రవాణా బాగా నిర్వహించుటకు.
ప్రాణాంతకమైన ప్రమాదాల నుండి తప్పించుకొనుటకు.
వాహన రద్దీ లేకుండా క్రమబద్దీకరించుటకు.
రోడ్లపై ఇతరులకు ఇబ్బందులు కలుగ చేయకుండా ఉండేందుకు.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. రోడ్లపై సైకిలు నడిపేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏవి ? *(మార్చి 10, అక్టోబర్ 99)*
2. మోటారు సైకిళ్ళు, స్కూటర్లు ఉపయోగించు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వ్రాయుము. *(మార్చి 99, 04, 09)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. సైకిలుకి వెనుక భాగంలో ఉండవలసినది ______________ (ఎర్రటి రిఫ్లెక్టరు) *(మార్చి 07, 10)*
2. జీబ్రా క్రాసింగ్ ______________ కొరకు. (పాదచారులు) *(జూన్ 06)*
3. రవాణా నిర్వహణ చాలా వరకు ______________ పై ఆధారపడి యుండును. (రవాణా విద్య) *(జూన్ 10, మార్చి 00)*
4. బాగా ఆలోచించి రూపొందించిన భద్రతా చర్యల వలన ______________ నివారించవచ్చును. (ప్రమాదాలు) *(మార్చి 03, జూన్ 09)*
5. ______________ అనే గుర్తు ఉండే రోడ్డుపైకి వెళ్ళరాదు. (ప్రవేశం లేదు) *(జూన్ 01, 05)*
6. మోటారు సైకిళ్ళు, స్కూటర్లు నడుపు వారికి తప్పనిసరిగా ______________ ఉండాలి. (డ్రైవింగ్ లైసెన్సు) *(జూన్ 04)*

## MAP POINTS - Paper - I

1. ఆస్ట్రియా *(మార్చి 99, 07, జూన్ 01, 03)*
2. బాల్టిక్ సముద్రం *(మార్చి 03, జూన్ 04)*
3. బెల్జియం *(మార్చి 01, 06)*
4. నల్ల సముద్రం *(జూన్ 02, 04, మార్చి 07)*
5. కాస్పియన్ సముద్రం *(మార్చి 99, 08)*
6. కార్సికా దీవి *(జూన్ 06, మార్చి 07)*
7. డెన్మార్క్ *(మార్చి 00, 01, 03, జూన్ 01)*
8. ఇంగ్లాండు *(మార్చి 09, జూన్ 08)*
9. ఫ్రాన్స్ *(మార్చి 04, 09)*
10. జర్మనీ *(మార్చి 00, 09, జూన్ 03)*
11. ఇటలీ *(మార్చి 02, 03, 05, 08)*
12. మధ్యధరా సముద్రం *(జూన్ 08, మార్చి 03, 06, అక్టోబర్ 99)*
13. నెదర్లాండ్స్, (లేదా) హాలెండ్ (లేదా) డచ్ *(మార్చి 03, 06, అక్టోబర్ 99)*
14. నార్వే *(మార్చి 06, 08, జూన్ 01, 04, 07)*

15. పోర్చుగల్ *(జూన్ 00, 02, 05, 07)*
16. డ్రేక్ నది *(మార్చి 09, అక్టోబర్ 99)*
17. రోమ్ *(మార్చి 99, 01, జూన్ 00, 03)*
18. స్పెయిన్ *(జూన్ 08, మార్చి 99, 01, 04, జూన్ 00, అక్టోబర్ 99)*
19. స్వీడన్ *(మార్చి 02, 09, అక్టోబర్ 99)*
20. ఇండియా *(మార్చి 00, 05, 06, జూన్ 01, 03, 07)*
21. ఇండోనేషియా *(జూన్ 01, 08, మార్చి 04)*
22. జపాన్ *(మార్చి 99, 00, 01, 05, 07, జూన్ 03, 06)*
23. చైనా *(మార్చి 08, జూన్ 05)*
24. న్యూఢిల్లీ *(మార్చి 05, జూన్ 04)*
25. ఫిలిప్పీన్స్ *(మార్చి 02, జూన్ 04)*
26. ఈజిప్టు *(మార్చి 03, 08, జూన్ 02, 03, 07)*
27. నమీబియా *(జూన్ 04, 08, మార్చి 99)*
28. నైజీరియా *(మార్చి 99, 01, జూన్ 00, 03, 07, అక్టోబర్ 99)*
29. ఎర్ర సముద్రం *(మార్చి 02, 04, 05, 07, జూన్ 05)*
30. కెనడా *(జూన్ 08, మార్చి 99, 02, 06)*
31. మెక్సికో *(మార్చి 00, 07, 08, జూన్ 01, 03, 05)*
32. న్యూయార్క్ *(మార్చి 04, 05, జూన్ 01, 04, 05, 06)*
33. అర్జెంటీనా *(మార్చి 99, 02, జూన్ 02, 04)*
34. బ్రెజిల్ *(మార్చి 00, 02, 04, 05, జూన్ 02, 08)*
35. చిలీ *(మార్చి 00, జూన్ 01, 05)*
36. వెనిజులా *(మార్చి 01, 06, జూన్ 01, 04, 07)*
37. న్యూజిలాండ్ *(మార్చి 07, జూన్ 05)*
38. టాస్మానియా *(మార్చి 00, జూన్ 06)*
39. హిందూ మహాసముద్రం *(మార్చి 01, 02, జూన్ 03, 07)*
40. అట్లాంటిక్ మహాసముద్రం *(మార్చి 04, 01)*
41. హడ్సన్ అఖాతం *(మార్చి 08, జూన్ 05)*
42. గ్రీన్ లాండ్ *(మార్చి 05, 09)*
43. నైలు నది *(మార్చి 03, అక్టోబర్ 99)*
44. దక్షిణ ఆఫ్రికా *(మార్చి 02, 04)*
45. ఇథియోపియా *(మార్చి 99, జూన్ 00)*
46. కాంగో *(జూన్ 04, మార్చి 04)*
47. శ్రీలంక *(మార్చి 04, 05)*
48. సిసిలీ *(జూన్ 00)*
49. ప్రేగ్ *(మార్చి 09)*
50. జైరే *(మార్చి 00, 01)*